بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 22.04.2022 (Telugu)**

# ధర్మబద్ధత మార్గములో నడుచుటయే మానవుని అందమైన ఆధ్యాత్మికత గలదు నిష్టాపరత వివరములు, లక్షణముల ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 22.04.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ప్రస్తుతం మనము రమజాన్ మాసములో వున్నాము. దాదాపు ఇరవై రోజులు ముగిసినవి. అల్లాహ్ తఆలా కృపానుసారము ప్రతి విశ్వాసుడు ఈ నెలలో ఈ పవిత్ర మాసమును సద్వినియోగం చేసుకొనుటకు కృషి చేస్తాడు. అల్లాహ్ తఆలా ఉపవాసములను విధించు ఆదేశములో ఆరంభములోనే ఉపవాస ఉద్దేశమును ఇట్లు సూచించెను. మీరు నిష్టాపరత పొందుటకే మీపై ఉపవాసములు విధించబడెను. ఉపవాసములతో పాటు మనము మన నిష్టాపరత ప్రామాణికమును గొప్ప స్థాయికి చేర్చినప్పుడే, అన్ని రకాల పాపముల నుండి దూరముండుటకు అల్లాహ్ తఆలా రక్షణలోకి వచ్చినప్పుడే మనము రమజాన్‌తో సరియైన లబ్ది పొందవచ్చును.

ఉపవాసము ఒక రక్షణ కవచమని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిరి. పేరుకు మాత్రమే ఉపవాసముండుట మనకు సరిపోతుందా? సిహ్‌రీ, ఇఫ్తారి చేయుటయే సరిపోతుందా? ఇంత వరకు మాత్రమే చేసి మనము ఉపవాస రక్షణ కవచము వెనుక రక్షణ పొందగలమా? కాదు. దీనికి సంబంధించిన విషయములను కూడ మనము చూడవలెను. ప్రాథమిక ఉద్దేశము لَعَلَّكُمْ تَتَّقُوْنَ అనగా 'మీరు ధర్మబద్ధత పొందవలెన'ని అల్లాహ్ తఆలా స్పష్టము చేసెను. కావున మనము మన ఉపవాసములను, మన రమజాన్‌ను అల్లాహ్ తఆలా ఉపవాసములు, రమజాన్‌గా మార్చినచో, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు, దాని ప్రతిఫలము స్వయంగా అల్లాహ్ తఆలాయే అగుతాడు, కావున అల్లాహ్ తఆలా ఆశించిన విధంగా మనము ఉన్నత ప్రామాణికము వరకు చేరుకోగలము.

మనము మనలను విశ్వాసులమని అందుము. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశములను ఆచరిస్తామని, వారి సల్లంను సంపూర్ణముగా విశ్వాస్తామని మనము ప్రకటిస్తుంటాము. వారి సల్లం భవిష్యవాణి ప్రకారము రావలసిన మసీహ్, మహ్దీ హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాం రూపంలో వచ్చారని, ఇప్పుడు ఇస్లాం ధర్మ పునఃప్రచార బాధ్యత అల్లాహ్ తఆలా వాగ్దానము మేరకు ఈ మసీహ్, మహ్దీ చేతిలోనే గలదని మనము నమ్ముతాము. కనుక మనలో ఇస్లాం నిజమైన స్ఫూర్తి కల్పించుకొనుటకు ఈ వాగ్దత్త మసీహ్(అ)తోనే మార్గదర్శనము పొందుట మన కర్తవ్యము.

నిష్టాపరత గురించి వారు (అ) ఏమి ఆదేశించారో అని మనము గమనించినప్పుడు ఈ అంశము

గురించి అనగా నిష్టాపరత ఏమిటి? అని కూడ మనకు తెలుస్తుంది. మేము ముస్లిములమని, మేము విశ్వసించామని మనము ప్రకటిస్తున్న విషయము విధితమే. దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. వినండి! మనిషి నిష్టాపరత పాటించుటయే విశ్వాస మొదటి దశ.

ఇంకా వారు (అ) ఇట్లు ఉపదేశించారు. నిష్టాపరత ఏమిటి? దీనికి సమాధానము ఏమనగా ప్రతి దుష్టత్వము నుండి తమను తాము దూరముంచుట. వాస్తవానికి మనము పరిశీలించినచో ఇదొక సాధారణ విషయము కాదు. మనము ఆత్మ పరిశీలన చేసుకున్నచో మనకు తెలియునదేమనగా మనము నిష్టాపరత హక్కులు చెల్లిస్తు అల్లాహ్ తఆలా హక్కులు చెల్లిస్తున్నామా, మనము నిష్టాపరతను అవలంభిస్తు ప్రజల హక్కులు చెల్లిస్తున్నామా. వారు (అ) ఇట్లు ఉపదేశించారు. ఈ విషయములన్నిటిని తెలుసుకోనంత వరకు నిష్టాపరత ఏమిటో మనకు తెలియనే తెలియదు. ఎందుకనగా అవగాహన లేనిదే ఏదియును లభించదు, దానిని మనిషి పొందనే లేడు. వారు (అ) ఇట్లు ఉపదేశించారు. అల్లాహ్ తఆలా హక్కులు ఏమిటి, ప్రజల హక్కులు ఏమిటి, ఏ ఏ విషయముల నుండి అల్లాహ్ తఆలా నివారించాడు, ఏ ఏ విషయములను చేయాలని అల్లాహ్ తఆలా ఆదేశించాడు ఇందుకు పదే పదే పవిత్ర ఖుర్‌ఆన్ పఠించండి. ఇట్లనిరి. చెడు పనుల పట్టిక వ్రాసుకొంటూ వుండండి. పవిత్ర ఖుర్‌ఆన్ చదువుతున్నప్పుడు అల్లాహ్ తఆలా కృప, దయానుపారము ఆయా చెడు పనుల నుండి దూరముండుటకు ప్రయత్నించండి.

ఈ రమజాన్‌లో మనము అధికంగా పవిత్ర ఖుర్‌ఆన్‌ను కూడ పఠిస్తుంటాము. వాస్తవానికి పవిత్ర ఖుర్‌ఆన్ పఠించుటకు ఎక్కువ శ్రద్ధ కలుగుతుంది. దీనిలో గల హెచ్చిరకలు, ఆదేశములను గమనిస్తు మనము పఠించవలెను. చెడు కార్యముల నుండి దూరముండవలెను. మంచి పనులు చేయుటకు ప్రయత్నించవలెను. వారు (అ) ఇట్లు ఉపదేశించారు. పవిత్ర ఖుర్‌ఆన్‌లో మొదటి నుండి చివరి వరకు చేయవలసిన ఆదేశములు, చేయకూడని విషయముల వివరములు గలవు.

వారు (అ) ఎంతో గట్టిగా ఇట్లు ఉపదేశించారు. మనిషి నిష్టాపరుడు కానంత వరకు అతని ప్రార్థనలు, దుఆలు ఆమోదము పొందవు. ఎందుకనగా అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను. إِنَّمَا يَتَقَبَّلُ اللّٰهُ مِنَ الْمُتَّقِيْنَ (అల్‌మాయిదహ్:28) అనగా ధర్మ బద్ధులైన వారి (బలిని) మాత్రమే అల్లాహ్ స్వీకరించుననెను.

ప్రార్థనల ఆమోదము అనగా ఏమటి? దీనికి సమాధనము ఏమనగా నమాజ్ ఆమోదించబడినది అంటే ఏమిటి? వాస్తవానికి నమాజ్ ప్రభావములు, నమాజ్ శుభములు నమాజ్ చదివేవారిలో ఏర్పడవలెను. ఆ ప్రభావములు, శుభములు ఏర్పడనంత వరకు కేవలం గుంజీలు అనబడును. కనుక మన రమజాన్, మన ఉపవాసములు ఇటువంటి ప్రామాణికము వరకు తీసుకెల్తున్నాయా లేదా అని మనము గమనించ వలెను. ఇట్లనిరి. కష్టము దుష్ట కర్మల నుండి దూరముండుటయే ఒక విశ్వాసికి మొదటి లక్ష్యం. దీనినే ధర్మబద్ధత అంటారు. కావున మన ప్రార్థనలు, మన ఉపవాసములు, మనము పవిత్ర ఖుర్‌ఆన్ చదవడం మనలో ఆచరణాత్మక మార్పులు కల్పించనిచో ఉపవాసముల ఉద్దేశము ధర్మబద్ధతను పొందుటకు మనము ప్రయత్నించనిచో మనము మన ఉపవాసముల లక్ష్యమును నెరవేర్చలేదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిన ఉపవాసము ఢాలు అనే విషయము గురించి మనము మాట్లాడుకున్నాము కాని ఆ ఢాలును పొందుటకు అవలంభించవలసిన పద్ధతిని నేర్చుకొనుటకు కృషి చేయలేదు. మనము సిహ్‌రీ, ఇఫ్తారి కొరకు ఏర్పాట్లు చేసుకున్నాము కాని సిహ్‌రీ, ఇఫ్తారి ఉద్దేశమును విస్మరించినాము. మనము పగలు మొత్తం ఏమియు తినకుండా, త్రాగకుండా గడిపినాము. కాని ఆ ఆకలి లక్ష్యమును పూర్తి చేయలేదు. ఆ లక్ష్యము ధర్మబద్ధతో పూర్తి అగును. మనలో ఏర్పడవలసిన

ధర్మబద్ధత ఎంతో ముఖ్యము. కావున ధర్మబద్ధత మనలో ఏర్పడినదా లేదా అని ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ఇంకా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ధర్మబద్ధత గురించి హ్జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పలు పంక్తులను ప్రవేశపెట్టిరి. వాటితో ధర్మబద్ధత ఏమిటి, ఎలాంటి ధర్మబద్ధతను మనలో కల్పించాలని హ్జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఆశించిరో మనకు మార్గదర్శనము లభిస్తుంది.

మనిషి ఏ నిజమైన ధర్మబద్ధతతో పరిశుభ్రము చేయబడునో, దేని కొరకు సందేశహరులు అవతరిస్తారో قَدْ اَفْلَحَ مَنْ زَكّٰىهَا కు అనగా 'కనుక దీనిని (ఆత్మను) పరిశుద్ధము చేసిన వాడు తమ ఆశయమును పొందునని (తెలిసి కొనుడు).' అనుగుణంగా వుంటుందో అది ప్రపంచములో కనుమరుగైనది. పరిశుద్ధత, పవిత్రత చాలా గొప్ప విషయము. మానవుడు పవిత్రుడు, పరిశుద్ధుడు అయినచో దేవదూతలు అతనితో కరచాలనం చేయును.

ప్రజలకు దీని ప్రాముఖ్యత తెలియదు. వాస్తవానికి వారి అన్ని అభిరుచులు ధర్మబద్ధమైన మార్గముల ద్వారనే లభించవచ్చును. దొంగ డబ్బు కొరకు దొంగతనము చేస్తాడు. కాని అతడు సహనము పాటించినచో అల్లాహ్ తఆలా అతనికి మరో మార్గము ద్వారా డబ్బు అందించును. ఇది కేవలం బాహ్య దొంగతనము మాత్రమే కాదు. కొందరు వ్యాపారులు అక్రమ మార్గములలో తమ వస్తువులను విక్రయిస్తారు. వారు కూడ ఇదే కోవకు చెందుతారు. విశ్వాసము మానవుని హృదయములో లేనప్పుడే అతడు ఇటువంటి చర్యలకు పాల్పడుతాడు.

ఇట్లనిరి. మేక ముందట పులి నిలబడి వున్నచో అది గడ్డి కూడ తినలేదు. మేక వంటి విశ్వాసము కూడ ప్రజలకు లేదు. మనిషి దుష్కర్మలు చేస్తున్నప్పుడు అల్లాహ్ తఆలా మనలను అనుక్షణం చూస్తున్నాడని అతడు గమనించవలెను. ఇట్లనిరి. నిజమైన మూలము, ఉద్దేశము ధర్మబద్ధతయే. ఇది ఎవరికి లభించినను అతనికి సర్వము లభించవచ్చును. ఇది లభించనిదే మానవుడు చిన్న పాపములు, పెద్ద పాపముల నుండి దూరముండలేడు.

నిష్టాపరత (ధర్మబద్ధత)తోనే సర్వము లభించును. ఈ నిష్టాపరతతోనే పవిత్ర ఖుర్ఆన్ ప్రారంభించ బడెను. اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ అనగా 'మేము నిన్నే ఆరాధింతుము, మేము నీ సహాయమునే అర్థింతుము'లో సైతం ధర్మబద్ధతయే బోధించబడెను. మనిషి పాటిస్తాడు. కాని భయముతో దానిని తన వైపు త్రిప్పుకొనుటకు భయపడుతాడు. కనుక అల్లాహ్ తఆలాతో సహాయము కోరుతాడు. ఇలాగే రెండవ స్థితి కూడ هُدًى لِّلْمُتَّقِيْنَ అనగా 'ధర్మ నిష్టాపరులకు ఇది మార్గదర్శకము.' నుండే మొదలవుతుంది. మానవుడు నిష్టాపరుడు అయినప్పుడే నమాజ్, ఉపవాసము, దానము మొదలగువన్నియు ఆమోదించబడును. పాపము వైపు ఆకర్షించు విషయములన్నిటిని అల్లాహ్ తఆలా దూరము చేస్తాడు. నిష్టాపరత వున్నప్పుడు భార్య అవసరము న్నచో భార్య అందించును, మందులు అవసరమున్నచో మందులు అందించును, ఏ వస్తువు అవసరమున్నదో అది అదించబడును. అతనికి తెలియని మార్గము నుండి అతనికి ఆహారము నొసంగును.

ఇంకా వారు (అ) ఇట్లు ఉపదేశించారు. ఏదేని విజయము విశ్వాసికి లభించినప్పుడు నేను ఇందుకు అర్హుణ్ణి కాదు, ఇదంతా అల్లాహ్ తఆలా తన అనుగ్రహముతో ప్రసాదించాడని పశ్చత్తాపపడుటయే విశ్వాసి గుణమనే సూత్రమును మీరు ఎల్లప్పుడు గుర్తుంచుకోండి. ఇటువంటి భావము కలిగినప్పుడు అల్లాహ్ తఆలాను ప్రశంసించును. ఇలా ప్రగతి సాధిస్తు, ప్రతి పరీక్షలో ముందడుగు వేస్తూ విశ్వాసము పొందుతాడు. ఇట్లనిరి. ప్రతి విషయమును విశ్వాసి అల్లాహ్‌కు అంటగట్టినప్పుడు అతనిపై వరముల ద్వారము తెరువబడును. ఇలా ప్రతి సఫలము తర్వాత అల్లాహ్ తఆలాతో అతనికి క్రొత్త సంబంధము

మొదలగును. తద్వారా అతనిలో మార్పు సంభవిస్తుంది. اِنَّ اللّٰہَ مَعَ الَّذِیۡنَ اتَّقَوۡا అనగా ధర్మమును పాటించు వారి వెంట నిశ్చయముగా అల్లాహ్ వుండునని జ్ఞప్తియందుంచుకొనుము.

ఇట్లనిరి. ధర్మబద్ధత ప్రభావము ఈ లోకములోనే నిష్టాపరునిపై పడడం మొదలవుతుంది. ఇది అప్పు కాదు. తక్షణమే చెల్లించు నగదు. విషము, ఔషధము శరీరముపై వెంటనే ప్రభావము చూపునట్లు నిష్టాపరత ప్రభావము కూడ పడుతుంది. సత్కర్మలు చేస్తున్నను, ప్రార్థనలు చేస్తున్నను, పుణ్యములు చేస్తున్నను మానవుని స్థితిపై ప్రభావము పడనిచో చింతించవలసిన విషయమే.

వారిట్లనిరి. నిజంగానే మానవునిపై అనేక మరణములు సంభవించనంత వరకు అతడు నిష్టాపరుడు కాలేడు. అన్ని పనులను విడిచిపెట్టి మొదట నిషాష్టపరత లక్ష్యములను అందుకోండి. నిష్టాపరత మార్గముల ను చూపుటకే ప్రవక్తలందరు అవతరించిరి. اِنۡ اَوۡلِیَآؤُہٗۤ اِلَّا الۡمُتَّقُوۡنَ(అన్ఫాల్:35) అనగా 'ధర్మమూర్తులు మాత్రమే అల్లాహ్ మిత్రులు'. కాని పవిత్ర ఖుర్ఆన్ ధర్మబద్ధపు సూక్ష్మ మార్గములను బోధించెను. మానవుడు తమ శక్తియుక్తులన్నిటిని అల్లాహ్‌ను పొందుటకు వినియోగించుటయే మా బోధ సారాంశము.

ముగింపులో హుజూరె అన్వర్ ఇట్లనిరి. మనకు ధర్మబద్ధత భావము, దాని లోతైన జ్ఞానము తెలియుటకు వివిధ కోణములలో హ॥్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన ఉపదేశములలోని కొన్నిటిని నేను వినిపించాను. మనము హ॥్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినట్లే వారి జమాఅత్‌లో ప్రవేశించినందున ధర్మబద్ధత నిజమైన స్ఫూర్తిని అర్థము చేసుకొని దానిని పాటించువారము కావలెను. రమజాన్‌లోని మిగిలిన ఈ రోజులలో సాధ్యమైనంత వరకు మనము ధర్మబద్ధత వాస్తవికతను అర్థము చేసుకొని అల్లాహ్ తఆలా హక్కులు, ప్రజల హక్కులు చెల్లించువారము కావలెను. ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మంయ్యహ్దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమంయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
| --- | --- |
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |